* కొత్తరచయితలు

# లవ్ స్టోరీ

## మౌనిక!

ఇది నిజం. 'నిజం' అన్నది ఎంత నిజమో నేను చెప్పేదీ అంతే నిజం.

మౌనిక ఎవరు? ఆమె నీకేమవుతుంది? అని మీరడిగితే సమాధానం చెప్పడం కష్టం.

గాలి పటానికి దారానికి వున్న సంబంధమే మా ఇద్దరి సంబంధం. నా ఆలోచనల్లో నా జీవితంలో ఆమె- ఆమె తాలూకు ఆలోచనలు మిళితమై పోయాయి. నేను 'నా' ఆమె 'పర' అన్న భావం నాలోలేదు. ఆమెను నేను ఎన్నడూ పరాయి వ్యక్తిగా భావించలేదు-భావించలేను కూడా.

ఇప్పుడయితే మౌనిక వయసు ఇరవైమూడేళ్ళు. మెడిసిన్ ఫైనల్ ఇయర్ చేస్తోంది. కాని నాకు తెలిసిన మౌనిక వయసు తొమ్మిదేళ్ళే. వాళ్ళ నాన్నగారు మా వీథిలో ఓ ఇల్లు కొనుక్కుని మకాం మార్చేటప్పటికి మౌనిక వయసు తొమ్మిదేళ్ళు. అప్పుడు మౌనిక ఫోర్త్ క్లాస్ చదువుతోంది.

నేనూ అదే క్లాసు. స్కూలుకి ఒకే రిక్షాలో కలిసి వెళ్ళేవాళ్ళం. మా ఇద్దరికీ పరీక్షల్లో దాదాపుగా ఒకే మార్కులు వచ్చేవి. పరీక్షలు పూర్తయిన తర్వాత లేకపోతే హాలిడేస్ ఇచ్చినప్పుడు నాన్నగారు నన్ను సినిమాకి తీసికెళ్ళేవారు. నాతోపాటు మౌనికని కూడా! అలాగే వాళ్ళ ఇంట్లోనివారు నన్నూ ఎంటర్‌టెయిన్ చేసేవారు. వాళ్ళ నాన్నగారు ఫైవ్‌స్టార్ చాకొలెట్- చాకోబార్ ఐస్‌క్రీమ్ తనతోపాటు నాకూ తీసుకొచ్చేవారు. మా ఇంట్లో ఏ ఫంక్షన్ జరుగుతున్నా తానూ అటెండ్, అలాగే నేనూ. కాని, మా ఫ్యామిలీస్ కలిసేవి కావు. కాన్వెంటు చదువు వరకు కలిసి రిక్షాలో వెళ్ళేవాళ్ళం. అదే కాలేజీ [illegible]

అలాగే తనకీ. ఒకరి కొకరం నీడలా అంటిపెట్టుకుని వుండటంవలన కాబోలు మా మధ్యకు మూడో వ్యక్తి రాలేదు. ప్రొఫెషనల్ కోర్సు సీన్ గ్రోప్ కూడా మరో కారణం అయివుండవచ్చు.



మా వేతుల్లోకి సైకిళ్ళొచ్చాయి. తాను బై.పి.సి. చేరింది-నేను ఎం.పి.సి.లో చేరాను. తాను చదివేది లేడీస్ కాలేజీలో. అయినా ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీషు-ట్యూషన్ [illegible] చోటకావడంతో ఉదయం కలిసి [illegible]వాళ్ళం. సాయంత్రం కలిసే వచ్చే వాళ్ళం. ఇంటివద్ద కలిసే చదువుకునే వాళ్ళం. నాకు తాను మినహా మరో స్నేహితుడుగాని స్నేహితురాలుగాని లేరు.

ఏమయితేనేం తనకి మెడిసిన్‌లో వున్న ఊళ్ళోనే సీటొచ్చింది. నాకు టాటా ఇన్‌స్టిట్యూట్‌లో సీటు రావడంతో స్థాన భ్రంశం తప్పలేదు. నేను ఇంజనీరుని కాబోతున్నా నన్న భావనకన్నా తాను



డాక్టరవుతుందన్న భావన నన్ను ఉక్కిరి బిక్కిరి చేసింది. అప్పటి వరకు ఇంట్లో వుండి చదువుకోవడం వలన నాకు ఉత్తరాలు రాయవలసిన అవసరం రాలేదు. కాని ఇప్పుడు ఇంటికి ఉత్తరాలు రాయవలసిన అవసరం వచ్చింది. నాన్న గారికి ఉత్తరం రాస్తూ, మౌనికకే కూడా మరో ఉత్తరం రాసేవాణ్ణి! హాస్టలు-కాలేజీ చదువు' ఈ విషయాలే మా లేఖల్లో దొర్లేవి. శెలవులకి ఇంటికి వెళ్ళినప్పుడు గంటలు, రోజుల తరబడి ఎన్నెన్నో ముచ్చట్లు. ఇద్దరి చదువులు వేరు-నేపథ్యం వేరు కావడంతో కావలసినన్ని కబుర్లు. మరో సంవత్సరంలో నా చదువు పూర్తవుతుంది. మాకు ఉద్యోగాలు గ్యారంటీ. అంటే మా జీవితాలు మేము బతికేస్తామన్నమాట. ఈ ఊహ వచ్చిన తర్వాత క్రమక్రమంగా జీవితాన్ని కొత్త కోణం నుంచి ఆలోచించడం ప్రారంభించాను. 'నా జీవిత భాగస్వామి...' అన్న ఆలోచన రాగానే మౌనికని మినహా మరో వ్యక్తిని ఊహించలేక పోతున్నాను. ఈ సమస్య ఎదురయినప్పుడు మౌనిక ఏ విధంగా రియాక్టు అవుతుందో నాకు బాగా తెలుసు. ఆమె అభిరుచులూ, అభిప్రాయాలూ తెలుసు. నా లేఖలలోని భాష, భావాలు మారిపోవడం ప్రారంభించాయి. క్రమక్రమంగా నా మనసులోని విషయాల్ని స్పష్టంగా, అతి స్పష్టంగా చెప్పడం ప్రారంభించాను. ఆమె ఆ విషయం మినహా మరెన్నో విషయాలు తన లేఖల్లో ప్రస్తావించేది. శెలవులకి ఇంటికి వెళ్ళినప్పుడు ముఖాముఖీ ఆ విషయమై తన అభిప్రాయం తెలుసుకోవాలనుకున్నాను. నేను వాళ్ళ ఇంటికి వెళ్తే చాలు తన మిగతా పనులన్నీ వాయిదా వేసుకుని నాకు కంపెనీ కంపెనీ చేసేది. అయితే ఆమె ప్రక్కన పనిమనిషో, వాళ్ళ అమ్మగారో వుండే వారు. విషయం అర్థం కావడానికి నాకు ఎక్కువ కాలం పట్టలేదు– మౌనిక కావాలనే వాళ్ళని అక్కడ వుంచుతోందని. 'నేనంటే తనకి చాలా శ్రద్ధ. అంతకు మించి ఇష్టం' అని తన ప్రతి చర్యలో నాకు అర్థమవుతూనే వుంది. కాని ఇలా ఎందుకు చేస్తుందో అర్థం కావడం లేదు. ఆఖరికి ఒక రోజున ఒంటరిగా వున్నప్పుడు విషయమేమిటని అడిగాను. "ప్లీజ్...ఆ ఒక్క

# జె. ప్రమోద్ కుమార్

ఇప్పటి వరకూ ఏ పత్రికకూ తమ రచనలు పంపని వారు మా ఆహ్వానాన్ని పురస్కరించుకొని కథగా రాయదగ్గ సంఘటనలు (తమ జీవితంలో తారస పడినవి) తమకు తోచిన విధంగా రాసి పంపుతున్నారు. అందరికీ కృతజ్ఞతలు. అయితే తమ రచనతో పాటు ఇప్పటివరకూ తమ రచనలు ఏ పత్రికలో వెలువడలేదని హామీ పత్రం రాసి పంపాలి. రచనలతో పాటు తమ ఫోటో కూడా అచ్చులో చూసుకోవాలన్న సరదా వున్న వారు పాస్‌పోర్టు సైజు ఫోటో కూడా పంపగోరతాం. మా కార్యాలయానికి అందిన ప్రతి రచనను విధిగా ప్రచురిస్తాం. కొత్తవారు పంపే ఈ రచనలను తిరిగి రాసి/ ఎడిట్ చేసే హక్కు సంపాదక వర్గానికి వుంది.

– ఎడిటర్



24-8-90 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

విషయమూ మాట్లాడొద్దు. నాకు భయమేస్తోంది...అన్నది నాకు ఆమె ఆంతర్యమేమిటో బోధపడలేదు. ఆ తర్వాత కూడా నా ప్రేమ లేఖలు వన్‌వేలో పోస్టవుతున్నాయి. శెలవులకి వెళ్ళినప్పుడు ఆమె తెచ్చి పెట్టుకున్న మరో మనిషి సమక్షంలో మాట్లాడుకునే వాళ్ళం.

నా చదువు పూర్తయింది. ఉద్యోగం కూడా వచ్చింది. తెలవారు జామున రైలు. ఆఖరి సారిగా నా చిన్ననాటి నేస్తాన్ని చూడటానికి వెళ్ళాను. నన్ను చూస్తూనే ఆప్యాయంగా పెదవులతో, కళ్ళతో నవ్వుతూ ఆహ్వానించింది. ఆమె నవ్వితే సెలయేటి జాలులోని యిసకలో గులకరాళ్ళు దొర్లి కొట్టుకుని చప్పుడైనట్లుంది.

నేను ఆరాధించే అసాధారణ అపూర్వ అపురూప సౌందర్య స్వాప్నిక- నా కళ్ళెదుట!

నా దృష్టి అప్రయత్నంగా ఆమె వేలి వేళ్ళ మీద నిలిచింది. మూడు నాలుగు అంగుళాల పొడవాటి వేళ్ళు. సన్నగా మొదలై చివరి కొచ్చేసరికి పీలగా అవటం వలన మరింత పొడవుగా నాజూగ్గా అనిపిస్తున్నాయి-ఆమె ప్రత్యేకత వేలి వేళ్ళలోనే కాదు వొంటి రంగులో కూడా వుంది. ఏనుగు దంతపు రంగు చాయ ఆమెది. ఆమె ముఖం తీరులో ఏదో అయస్కాంతంలాంటి ఆకర్షణ.

సన్నం మీద పొడవుగ్గా అనిపిస్తోంది. మళ్ళీ ఎంత కాలానికి ఈమెని ఎలా...చూడగలనో! అన్న తపనతో చూస్తుండిపోయాను.

విల్లులా వొంపు తిరిగిన ఆమె పై పెదవి అదురు కనపడకుండా క్రింది పళ్ళతో నొక్కిపట్టింది.

"నాకు ఉద్యోగం వచ్చింది. రేపు ఉదయానే వెళ్ళిపోతున్నాను..." మా ఇద్దరి మధ్య మరో మనిషి ఆమె అమ్మగారు వున్నా చెప్పవలసిన విషయన్ని చెప్పాను.

"తెలుసు..." అన్నట్టుగా ఆమె తలూపినపుడు, ఆమె చెవులకున్న జూకాలు మనోహరంగా కదిలాయి.

గుండ్రని నల్లటి ఆమె కళ్ళు ఆలోచిస్తున్నట్టు గుర్తుగా తీక్షణంగా మారడం అరుదైన సంఘటన అనుభవంలోకి వచ్చింది. ఆ నల్లని కళ్ళపై ఒత్తుగా వున్న కనుబొమ ల్ని ఆమె అమ్మగారి సమక్షంలో అంతగా చూడటం సభ్యత కాదను కుని తల తిప్పేసుకున్నాను.

చివరకు "వెళ్ళొస్తా..." అంటూ లేచిన నా దృష్టి ఆమె ముఖం మీద నిలిచింది.

ఆమె కళ్ళలో తడి!

నా గుండె మీద చెమ్మ!!

* * *

కొత్త ఊరు

కొత్త ఉద్యోగం-తొలి ఉద్యోగం-మొదటి రోజు.

అయినా నా ధ్యాసంతా మౌనిక మీదే వుంది. నాకు ఊహ తెలిసిన తర్వాత తొలి సారిగా ఆమె కంట తడి చూశాను.

నేనంటే ఆమెకు చాలా ఇష్టం. కాని ఆ ప్రతిపాదన పట్ల తన అభిప్రాయమేమిటో స్పష్టంగా చెప్పదు. ఆ మౌనాన్ని ఛేదించాలి. ఈ కథకి అందమైన ముగింపు చెప్పాలి అని నిర్ణయించుకున్నాను.

లెటరుపాడ్ తీసుకున్నాను.

ఉద్యోగంలో చేరిన తర్వాత-తొలి లేఖ రాస్తున్నాను.

మౌనికా!

కొన్ని కుటుంబాలలో మేనరికాలు వుంటాయి. పుట్టగానే ఫలానా...ఫలానా భార్యాభర్తలు అని ముద్ర వేస్తారు పెద్దలు. కాన్వెంటు రోజుల్నుంచి ఒకే క్లాసులో చదువుకున్నాం. ఒకే

> రచయిత చిరునామా
> జె.ఎస్. ప్రమోద్ కుమార్
> ప్రైవేట్,టాటా కన్‌సెల్టెన్సీ సర్వీస్
> 10th ఫ్లోర్, విక్రమ్ టవర్స్, రాజేంద్ర ప్లేస్,
> న్యూఢిల్లీ-110 008

రిక్షాలో స్కూలుకి వెళ్ళాం. మనకి తెలియకుండానే మన జీవితాలు కలిసిపోయాయి. అయితే మీ పెద్దలు నీ ఇష్టాయిష్టాలు తెలుసుకోకుండా నీకు పెళ్ళి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసింది. ఆడపిల్లవి నీ వెలాగూ చెప్పలేవు. అందుకే నేను మీ వాళ్ళకి ఈ రోజే ఉత్తరం రాస్తున్నాను. నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నాకు చదువు వుంది. ఉద్యోగం వుంది- భాగస్వామిని గౌరవించగల సంస్కారం వుంది. అన్నిటినీ మించి నీ అభిమత మేమిటో నాకు తెలుసు. నేను నిన్ను పెళ్ళాడదలిచానని, దయచేసి మా ఇద్దర్నీ వేరు చేయకండి అని ఉత్తరం రాస్తున్నాను. అప్పుడు మీ వాళ్ళు విధిగా నీ అభిప్రాయం అడుగుతారు. మౌనికా! అప్పుడయినా నీ మౌనాన్ని విడిచిపెడ తావు గదూ! కత్తి లేకుండా రక్తం చిందకుండా నాకు కన్నీటి రుచిని చూపించవు గదూ!

— ఎన్నటికీ నీ వాడు

... ...

నా పథకం ఫలించింది. ఆమె మౌన వ్రతం భగ్నమయింది. తిరుగు టపాలో సమాధానం వచ్చింది. నా ప్రేయసి నాకు రాసిన తొలి లేఖని యథాతథంగా ఇక్కడ ఇవ్వను.



సారాంశం మాత్రమే చెబుతాను. ఎందుకంటే కొన్ని అను భూతులు నాకే పరిమితం కావాలి.

"మీ నుంచి ఉత్తరం వస్తుందన్న నా అంచనా తప్పలేదు. అంటే నేను నిన్ను ఎంతగా స్టడీ చేశానో చూశావా!/వర్షం పడితే 'నా...ఇన్‌హేలర్ జేబులో వేసుకుని తిరుగుతూ వుంటాడు.' ఎండ ఎక్కువగా వుంటే!...ఉల్లిపాయ జేబులో పెట్టుకుని తిరుగుతూ వుంటాడు' అని ప్రతి రోజూ నీ గురించే ఆలోచిస్తున్న నేను ఆఖరి రోజున నా మనసు లోని మాట చెప్పాలనుకున్నాను. పూర్వం నీవెప్పుడొచ్చినా ప్రక్కన అమ్మనో పనిమనిషినో తోడు వుంచుకునే దాన్ని. కాని నీ వెళ్ళిపోతున్న రోజున అమ్మ ఓ రెండు నిముషాలు ఇంట్లోకి వెళ్తే బాగుణ్ణు అనుకున్నాను. ఆ రోజున అమ్మని నేను పిలవక పోయినా వచ్చింది. ఎన్నో ఏళ్ళ నుంచి చెప్పాలనుకున్న విషయాన్ని చెప్పలేక సుడులు తిరుగుతున్న ఏడ్పుని అణచుకోలేక నేనెంత తల్లడిల్లానో! బైది బై...ఇన్నేళ్ళ నా మౌనానికి కారణం- ఆనకట్టకి గండి పడితే కట్ట ఆగదు. అలాగే చదువు పూర్తి కాకుండానే నేను నీకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే నిన్ను నీవు నిగ్రహించుకోలేవు. నన్ను నేను అదుపులో పెట్టుకోలేను. ఇద్దరికీ దుర్భరమైన ఆ పరిస్థితి నుంచి బయట పడాలంటే నాకు అదొక్కటే పరిష్కారంగా కనిపించింది. నీకు తెలిసింది రాంగ్ ఇన్‌ఫర్‌మేషను. తొందరపడి మా వాళ్ళకి ఉత్తరం రాయకు. రాసినా అది వాళ్ళకి అందకుండా నా ఏర్పాట్లు నేను చేశాను. ఇదే ఉత్తరం నీ నుంచి మా వాళ్ళకి నా పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత అందితే ఈ భూమి మీద నాకంటే అదృష్టవంతులు మరొకరు వుండరు.

ఎన్నటికీ నీ
మౌనిక!

ఆ ఉత్తరం చూసిన నేను-

టాటా ఇన్‌స్టిట్యూట్‌లో అడ్మిషన్ వచ్చినప్పుడుగాని, చదువు పూర్తి కాగానే ఉద్యోగం వచ్చినప్పుడుగాని పొందని థ్రిల్‌ని అనుభవించాను. ఆమె మౌనాన్ని ఛేదించాను. నా మౌనికని నా దాన్ని చేసుకున్నాను.

"నా లవ్...మౌనికా ఈజ్ మై లైఫ్ పార్ట్‌నర్..."

నా మనసంతా ప్రశాంతంగా వుంది.

బైదిబై...ఇప్పటి వరకూ నా పేరు చెప్పలేదు కదూ! నా పేరు ప్రమోద్...